ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్‌వాజ్‌పేయి జయంతి వేడుకలను పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజెఆర్ క్లినిక్‌లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ బండ జగన్‌యాదవ్, బొమ్మగాని శివకుమార్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి జాలిగం రమేష్, మండల నాయకుడు తలారి సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు ముంజ సాగర్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు గుంటిపల్లి సుధాకర్, నాయకులు చామంతుల మహేష్, సుంకరి రవి, చామంతుల బబ్బులు, కోనేటి అరవింద్, రేపోజు సాయితేజ పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులే ఆపద్బాంధవులు

నవతెలంగాణ-తొగుట



మానవతా దృక్పథంతో మిత్రుల కుటుంబానికి అండగా నిలవాలననే దృఢ సంకల్పంతో ఎంతో గొప్పదని పూర్వ విద్యార్థులు అన్నారు. సోమవారం పల్లేపహాడ్ గ్రామంలో 2010-2011 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన కీసరి రజిత కుటుంబానికి రూ.17 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కొమ్ము నరేష్ యాదవ్, బొనకొండ రాజు, కొమ్ము శేఖర్ యాదవ్, నీరుడి ప్రసాద్, కుమ్మరి భిక్షపతి, డాకురి వెంకటేష్, బొనకొండ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో గెలుపోటములు సహజం

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండ లంలోని గుడి కందుల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు పద్మా రెడ్డి తో పాటు మరో 30 మంది కార్యకర్తలు బీజేపీకి రాజీనామా చేసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ఈ నెల 28 నుంచి గ్రామ సభలు ప్రారంభమవుతాయన్నారు. గ్రామసభలకు అందరూ సహకరించాలని కోరారు. అంతకు ముందు పార్టీలో చేరిన సూకూరు అశోక్, కోళ్ల పద్మా రెడ్డి, ఆకునురి కనకే, సూకూరు యాదయ్య తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,ఫిషర్ మెన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముది రాజ్,జిల్లా నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్,మాజీ సర్పంచ్ కొంగరి నర్సింలు,పులి రోజు నరసవ్వ, రమేష్,రవి,శ్రీకాంత్, నాగరాజు, రాములు, విజయేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు సన్మానం

నవతెలంగాణ-జిన్నారం



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను జిన్నారం మండల అభివద్ధి అధికారి ఏ.రాములు బందం సోమవారం ప్రత్యేకంగా కలిసింది. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు.





ఉమ్మడి మెదక్ జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో గల చర్చిల్లో సోమవారం క్రిస్మస్ పండుగను కన్నులపండువగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసును స్తుతిస్తూ భక్తి గీతాలు, కీర్తలు ఆలపించారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. చిన్నారులు, యువత వివిధ వేషధారణల్లో అలరించారు.

ఇక ప్రజాపాలన

- 28 నుంచి జనవరి 6 వరకు గ్రామసభలు
- రోజుకు రెండు సిప్టుల్లో దరఖాస్తుల స్వీకరణ
- ప్రజల నుంచి దరఖాస్తులు
- గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక బృందాలు

సజావుగా సాగేలా ఏర్పాట్లు చేసిన కలెక్టర్లు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజలకు చేరవగా పాలనను అందించడానికి ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టింది. వంద రోజుల్లో ఆరు పథకాల్ని అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అర్హులైన, నిజమైన లబ్దిదారులకు దశలవారీగా నిర్దీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగేస్తోంది. క్షేత్రస్థాయిలో జవాబుదారీతనం, పారదర్శకతతో కూడిన మెరుగైన పరిపాలన ప్రజాభిప్రాయానికి అనుగుణంగా అందించడమే ఉద్దేశమంటున్నారు. ప్రజల ముంగిట్లో పరిపాలనను తీసుకొచ్చి వివిధ సమస్యలను పరిష్కరించడం, సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారతను చేకూర్చడం ప్రధాన లక్ష్యంగా పేర్కొంటున్నారు. ప్రతి నాల్గు నెలలకోసారి ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ప్రజా పాలన కార్యక్రమం షెడ్యూల్

ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ సెలవు రోజులైన డిసెంబర్ 31, జనవరి 1 మినహాయించి 8 రోజుల పాటు గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సిప్టులవారీగా ప్రజల నుంచి దరఖాస్తుల్ని స్వీకరిస్తారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కౌంటర్లలో దరకాస్తులు స్వీకరిస్తారు. ఆయా గ్రామాలు, వార్డుల్లో దివ్యాంగులు, మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మెదక్ జిల్లాలోని 469 గ్రామ పంచాయతీలు, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్, మెదక్ మున్సిపాలిటీల్లోని వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీలు, సంగారెడ్డి, అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్, సదాశివపేట, తెల్లాపూర్, బొల్లారం, అమీన్‌పూర్ 8 మున్సిపాలిటీల్లోని వార్డుల్లో గ్రామ సభలు జరపనున్నారు. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, చేర్యాల, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీల్లోని వార్డుల్లో సభలు జరగనున్నాయి.

అధికారుల బృందాల ఏర్పాటు

ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించేందుకు ఆయా జిల్లాలవారీగా అధికారులు బృందాలుగా ఏర్పడనున్నారు. ప్రతి మండలం వారిగా అధికారులు బృందాలుగా ఏర్పడతారు. ప్రతి రోజు రెండు గ్రామాలు, రెండు వార్డుల్లో సభలు జరుపుతారు. మెదక్ జిల్లాలో 21 మండలాలు, సంగారెడ్డి జిల్లాలో 27 మండలాలు, సిద్దిపేట జిల్లాలో 25 మండలాల వారిగా బృందాలేర్పాట్లు చేస్తున్నారు. ఈ బృందాల్లో తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీఓ, మరో అధికారి, వ్యవసాయ అధికారి, ప్రతినిధి, పౌర సరఫరాల శాఖ ప్రతినిధి, పీహెచ్‌సీ అధికారి, ఆరోగ్య శాఖ ప్రతినిధి, మండల విద్యాధికారి, ప్రతినిధి, ట్రాన్స్‌కో ఎఈ, ప్రతినిధి, మండల పంచాయతీ అధికారి, ప్రతినిధి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్, రెవెన్యూ, పౌరసరఫరాలు, విద్య, వైద్యం, విద్యుత్ శాఖల ప్రతినిధులతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తారు.

దరఖాస్తులు స్వీకరించే పథకాలు

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా ఈ కింద పథకాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత వంటి ఐదు పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. రైతుబంధు కింద పెట్టుబడి రాయితీ పొందుతున్న రైతులకు ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా కింద సాయం అందించనుంది. పట్టాదారులకు ఎకరాలకు రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున అందిస్తామని చెప్పారు. క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించారు. ఈ మేరకు ఎవరెవరు అర్హులనేది నిర్ధారించేందుకు దరఖాస్తుల్ని స్వీకరిస్తారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం, 250 చదరపు గజాల స్థలం పంపిణీ కోసం కూడా పేద కుటుంబాల నుంచి దరఖాస్తులు తీసుకుంటారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. అందు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. చేయూత కింద పింఛన్‌దారులకు రూ.4 వేలు చెల్లిస్తారు. ప్రస్తుత ఆసరా పింఛన్‌దారులతో పాటు కొత్తగా మంజూరు చేయుట దరఖాస్తులు స్వీకరిస్తారు. మహాలక్ష్మి పథకం కింద రూ.2500, రూ.500 లకే సిలిండర్ పంపిణీ చేస్తారు. వీటి కోసం కూడా దరఖాస్తులు చేసుకోవాలి.

ఏర్పాట్లు చేస్తున్న కలెక్టర్లు

ప్రజాపాలన కార్యక్రమం విజయవంతమయ్యేందుకు గ్రామ సభలు సజావుగా సాగేందుకు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట కలెక్టర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం సంగారెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మెదక్ కలెక్టర్ కూడా అధికారుల సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు.

సంగారెడ్డి కలెక్టర్ డాక్టర్ శరత్, మెదక్ జిలా కలెక్టర్ రాజర్షి షా, సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత జీవన్ పాటిల్ ప్రజా పాలన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మండల స్థాయిలో అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గ్రామ, వార్డు సభల్ని ఎలా నిర్వహించాలనే విషయాలపై కూడా చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించే విధంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మూడు జిల్లాల్లోనూ అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తుంది.

పటాన్‌చెరులో భూ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో టౌన్ షిప్, పరిశ్రమల పేరిట ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే గత ప్రభుత్వం రైతుల భూములను లాక్కున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్ ఆరోపించారు. పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్ల గ్రామంలో సర్వేనెంబర్ 120,121,125లలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 227 ఏకరాల రైతుల భూములను తీసుకోడానికి ప్రయత్నం చేసిందన్నారు. రైతుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేయలేదన్నారు. 250 మంది రైతులకు ఎకరాకు రూ.15లక్షల75వేల చొప్పున ప్రభుత్వం నిర్ణయించగా.. 100 మంది రైతులు నష్ట పరిహారం తీసుకోలేద న్నారు. భూములను తమకే ఇవ్వాలని, ఇప్పటికే హై కోర్ట్‌ను ఆశ్రయించారన్నారు. పచ్చని పంటలు పండే భూములను టౌన్షిప్‌ల కోసం ప్రభుత్వం లాక్కోవడమేమిటని ప్రశ్నించారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో తీసుకుంటే ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని, 500గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఐనోలు గ్రామంలో పరిశ్రమల ఏర్పాటు కోసం సర్వే నెంబర్ 39లో 40 ఏకరల పేదల భూములను తీసుకుందని, ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమను కూడా ఏర్పాటు చేయకపోవడంలో అంతర్యం ఏమేమిటని ప్రశ్నించారు. ఐలాపూర్ గ్రామంలో దాదాపు 500 మంది పేదలు గత ప్రభుత్వ హయాంలో నిర్మించుకున్న ఇండ్లను కూల్చి వేసిందని నేటికీ ఆ పేదలకు న్యాయం జరగలేదని వాపోయారు. ఐలాపూర్ ఘటనలో సమగ్ర మైన దర్యాప్తు చేపట్టి ఇండ్లు నిర్మించుకున్న పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాజీద్ అలీ, నాయకులు బి నాగేశ్వరరావు,బి అర్జున్, రామచంద్ర మూర్తి, సురేష్ కుమార్,వి అర్జున్ లు పాల్గొన్నారు.

జీతం రాక, ఆకలితో అలమటించి వీఆర్‌ఏ మృతి

అనాథలైన పిల్లలు

నవ తెలంగాణ -గజ్వేల్





గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా జీతం రాక.. ఆకలికి అలమటిస్తూ అనారోగ్యానికి గురై మహిళా వీఆర్‌ఏ మృతి చెందిన సంఘటన గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వీఆర్‌ఏ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన నీరుడి భాస్కర్(30) రెండు సంవత్సరాల క్రితం విలేజి రెవెన్యూ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అదే స్థానంలో ఆయన సతీమణి నీరుడి కవితకు ఉద్యోగం కల్పించారు. గత ప్రభుత్వం వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేస్తూ అందులో పని చేస్తున్న సిబ్బందిని ఇతర శాఖల్లోకి బదిలీ చేసింది. నీరుడి కవిత(26)కు గజ్వేల్ ఇరిగేషన్ శాఖలో అటెండర్‌గా బదిలీ చేశారు. ఆరు నెలల నుంచి గత ప్రభుత్వం జీతభత్యాలు ఇవ్వలేకపోయింది. ఇంటిలో భర్త చనిపోయి ముగ్గురు పిల్లల భారం కవితపై పడడంతో... సెలవు రోజుల్లో కాయ కష్టం చేస్తూ పిల్లలను పోషించుకుంటోంది. గ్రామంలో అప్పులు చేసి పిల్లలను పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలోనే కవితకు తీవ్రమైన జ్వరం రావడంతో ఆమె తల్లి సుగుణ హైదరాబాద్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. కొద్దిరోజుల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నా ఆమె ఆరోగ్యం బాగుపడలేదు. మెరుగైన వైద్యం చేయించుకోవాలంటే డబ్బులు లేవు. ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఒకరోజు తిని మరో రోజు ఉపవాసం ఉంటున్నారు. పని భారం పడటంతో కవిత అనారోగ్యం పాలైంది. సోమవారం తెల్లవారుజామున ఆమె కన్నుమూశారు. కవితకు ముగ్గురు పిల్లలు కావ్యశ్రీ(5), శ్రీవాణి(03), రుషిత్ కుమార్(18 నెలలు) ఉన్నారు. కవిత మృతి చెందడంతో పిల్లలు అనాథలయ్యారు. కవిత తల్లిగారి ఊరు గజ్వేల్ మండలం సేరుపల్లి గ్రామం. తల్లి సుగుణపై ఆ పిల్లల పెంపకం భారం పడే అవకాశం ఉంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే కవిత మృతి చెందినది గ్రామస్తులు, వీఆర్‌ఏలు మండిపడుతున్నారు. వీఆర్‌ఏ వ్యవస్థను రద్దుచేసి వేరే శాఖలో బదిలీ చేసినప్పటికీ సమయానికి జీతాలు ఇవ్వకపోవడంతో చాలా కుటుంబాలు చిన్నాభిన్నంగా మారుతున్నాయి. కవిత చనిపోవడంతో ముగ్గురు చిన్నారులు బిక్కుబిక్కుమంటుండం చూసి స్థానికులు కన్నీరు పెట్టారు. తల్లిదండ్రులను కోల్పోయి రోడ్డున పడ్డారు.. అయ్యో పాపం అంటున్నారు. గ్రామస్తుల ఆర్థిక సాయంతో కవిత అంత్యక్రియలు చేస్తున్నట్లు సర్పంచ్ మల్లం రాజు తెలిపారు.

నీరుడు కవిత కుటుంబాన్ని ఆదుకోవాలి



గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సకాలంలో జీతం అందక, సరైన వైద్యం చేయించుకోలేక అనారోగ్యంతో మృతి చెందిన నీరుడి కవిత కుటుంబాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ విధానం వల్ల కవిత కుటుంబం రోడ్డున పడ్డదన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కవిత మృతితో ఆమె ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారన్నారు. కవిత పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వం భరించాలని, తదనంతరం ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు





















నవతెలంగాణ - మెదక్

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకుని సోమవారం మెదక్ పట్టణంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సీఎస్ఐ చర్చిలో అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున నిర్వహించిన తొలి ఆరాధన ప్రార్థనలో మెదక్ సీఎస్ఐ చర్చి ఇన్‌చార్జి బిషప్ పద్మారావు, రెండో ఆరాధనలో ప్రిసిబిటర్ ఇంఛార్జి శాంతయ్య దైవ సందేశం అందజేశారు. దేవుడు తన కుమారుడైన యేసు ప్రభువును భూమిపైకి పంపించిన రోజే క్రిస్మస్ అని, క్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్ పండుగ అని చెప్పారు. క్రీస్తు రాక ఈ లోకానికి శుభసూచకమన్నారు. ఆకాశంలో తోకచుక్క ఉద్భవించగానే ఈ విశ్వానికి వెలుగులా మన జీవితాలు మార్చడానికి వచ్చిన దేవుడే ఏసుప్రభు అని తెలిపారు. ప్రభువైన యేసు ఈలోకాన్ని ఎంతగానో ప్రేమించాడని, ఆయన ఆలోచన కర్త గల దేవుడు అని, ఈ సమాజానికి అధిపతి అని చెప్పారు. లోకంలోని ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలన్నదే ప్రభువు అభిమతమన్నారు. ఏసు చూపిన మార్గాన్ని అనుసరించి శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకొని నడుచుకోవాలని సూచించారు. ప్రభువుకు మరణం లేదని, ఆయన మాటల్లో జీవముందని చెప్పారు. సమాజ రక్షకుడిగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. ప్రభువు చూపిన మార్గాలను అనుసరించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశమని చెప్పారు. ప్రజలకు, క్రైస్తవులకు, మహా దేవాలయానికి విచ్చేసిన భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాన్ని ఎమ్మెల్యే రోహిత్, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, చర్చి కమిటీ ట్రెజరర్ సంపత్, సెక్రెటరీ శాంసన్ సందీప్, సభ్యులు ప్రభాకర్, సువన్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-తొగుట

క్రిస్మస్ పండుగ వేడుకలను సోమవారం సిద్దిపేట జిల్లాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. సబ్బండవర్గాల సంక్షేమమే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ కృషి చేశారని దుబ్బాక ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట, లింగాపూర్ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను పాస్టర్లు సత్యం, ఆంధ్రయ్య, ఎబెలు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి,సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం, నాయకులు ఎం చంద్రారెడ్డి,బక్క కనకయ్య,పాల లక్ష్మణ్ గౌడ్,సుతారి రమేష్,డబ్బికారి పెంటోజీ, మాదాసు అరుణ్ కుమార్,పాత్కుల బాలయ్య, బండారు స్వామి గౌడ్,వెంకట్ రెడ్డి,సిరిసిల్లా రాజే శం,భాస్కర్ గౌడ్,సుభాష్ గౌడ్,తగరం అశోక్, గణేష్,బండారు రమేష్ గౌడ్,జహంగేర్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో బిలీవర్స్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. క్రైస్తవ సోదరీ సోదరీమణులకు అభిమానులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, ఎండి అయూబ్, బొల్లం శ్రీలత ,నవీన్ పాస్టర్, బిలీవర్స్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి

అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి, మిరుదొడ్డి, అల్వాల, చెప్యాలతో పాటు పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ గజ్జెల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీసు రాజు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు సుకురి లింగం ముఖ్య అతిథిగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో క్రైస్తవులు రాజు, బాలరాజు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో బేతెలు ప్రార్థన మందిరంలో పాస్టర్ మేకల దయాకర్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గీతాలాపన, బైబిల్ పారాయణాలతో ఏసుక్రీస్తు జన్మదినాన్ని నిర్వహించుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వితంతులకు చీరలు పంపిణీ చేశారు. పాస్టర్ మేకల దయాకర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, మహిళలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్

ఏసుక్రీస్తు అనుగ్రహంతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ప్రశాంతమైన వాతావరణంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో క్రైస్తవులు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ వేడుకలకు మండల పరిధిలోని రాయపోల్, తిమ్మక్ పల్లి, అనాజీపూర్, కొత్తపల్లి, రామారం, వడ్డేపల్లి, బేగంపేట, ముంగాజ్ పల్లి, ఆరేపల్లి తదితర గ్రామాల్లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తిమ్మక్‌పల్లిలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసును కొలుస్తూ ఆలపించిన దేశభక్తి గీతాలు, కీర్తనలు అరించాయి. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,జడ్పీటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

ఏసు ప్రభువు బోధనలు అనుసరణీయమని, ఆయన చూపిన శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, నిరీక్షణ గొప్ప లక్షణాలు ఎప్పటికి మానవాళి ఆచరించాలని రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సీయోను ఏవాంజీకల్ చర్చి ధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలకు రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్,ఎంపీపీ నిర్మల, రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణీ పోచయ్య,కాంగ్రెస్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి,మానాల రవి,శానగొండ శరత్,బోనగం రాజేశం,జెల్లా ప్రభాకర్,మెట్ట నాగారాజు,కవ్వంపల్లి యువసేన అధ్యక్షుడు కత్తి రమేశ్ ముఖ్య అతిథులుగా సహోదరి ఓరుగంటి మిరియం కలిసి హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోయర్ టీం అలపించిన క్రైస్తవ గీతాలు,యేసుక్రీస్తు జన్మదిన ఘట్టం సంఘ సభ్యులను అలరించాయి.మండలంలోని తోటపల్లి,లక్ష్మీపూర్, బేగంపేట,కల్లెపల్లి,గుండారం,బెజ్జంకి క్రాసింగ్ గ్రామాల్లోని చర్చిల్లోని క్రైస్తవులు క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.మండల కేంద్రంలోని బెతేస్థ ప్రేయర్ హౌస్ పాస్టర్ బోష ప్రభాకర్ కృపా భవనంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సీయోను ఏవాంజీకల్ చర్చి పాస్టర్ ఓరుగంటి విక్కి,చర్చి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్

క్రిస్మస్ పండుగ సందర్భంగా చిన్నారులు పలురకాల వేషధారణల్లో అలరించారు. చిన్నారి సమృద్ధను శాంతితాతగా, క్రిస్మస్ చెట్టును అలంకరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శెట్టి రమ్య శ్రీనివాస్ కుమారుడు చిన్నారి సమృద్ధ. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి

మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. అక్బరుపేట-భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామంలో ఉప సర్పంచ్ గురుక పర్శరాములు చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా చర్చికి సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. పండుగలను అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని సూచించారు.

నవతెలంగాణ-కల్హేర్

కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ మండలాధ్యక్షులు శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బాచేపల్లిలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామిదాస్, దేవదాస్, సాయిలు, ఏసు, అనిల్, బాలరాజ్, ప్రవీణ్, సీమన్ టైగర్ తదితరులు పాల్గొన్నారు,

కల్హేర్ మండలంలోని ఖానాపూర్(కె) గ్రామ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి.. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కే గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్, బీఆర్‌ఎస్ యువ నాయకులు ప్రశాంత్ సాగర్ పాల్గొని.. క్రిస్టియన్ సోదరి సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు,

పుల్కల్..

పుల్కల్ ఉమ్మడి పరిధిలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు ఏసుక్రీస్తును స్మరించుకున్నారు. ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని.. రైతులు, కూలీలు లాభాలు పొందాలని కోరుకున్నారు.

వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట



మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి 99వ జయంతి సందర్భంగా అందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణ ఏరియా ఆసుపత్రిలో సోమవారం.. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేశారన్నారు. పార్టీ బలోపేతానికి కూడా ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ప్రభాత్ కుమార్ జైస్వాల్, రుద్రారం మానయ్య, మండల నాయకులు మహేందర్, ఆంజనేయులు యాదవ్, ఆంజనేయులు ముదిరాజ్, ఎండి ఖలీల్, కాశీనాథ్, మోహన్, గోపి, హరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులకు స్వీట్లు, కేక్‌లు పంచిన నవీన్‌కుమార్

నవతెలంగాణ-జహీరాబాద్



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డిను హైదరాబాద్‌లోని వారి నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు అనంత నవీన్‌కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్రిస్మస్ సందర్భంగా వారికి స్వీట్లు, కేక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలన్నారు. మరోకసారి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వట్‌పల్లి డీలర్స్ అసోషియేషన్

నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి మండల డీలర్స్ అసోసియేషన్ కార్యవర్గం.. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్‌జోష్ ఆధ్వర్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులుసాగర్, నారాయణరెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మి మాతా విగ్రహ ప్రతిష్టపనలో ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని ఉజ్లాంపాడ్ గ్రామ సర్పంచ్ శోభబాయి బశ్వరాజ్ శెరికర్ మొక్కును పురస్కరించుకుని ఆలయంలో శ్రీ శ్రీ లక్ష్మి మాతా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మరియు శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ మరియు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని పూలమాలలతో సర్పంచ్ సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి అధ్యక్షుడు అరుణ్ రాజ్ షేరికర్, మాజీ ఎమ్మెల్యే కూతురు శ్రేయ రెడ్డి, కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహ్మారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వాటర్ ఫిల్టర్ ఆపరేటర్ మృతి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

గుండెపోటుతో వాటర్ ఫిల్టర్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన మనూర్ మండంలోని బోరంచలో ఆదివారం రాత్రి జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖేడ్ మండలం సంజీవ్‌పేట్‌కు చెందిన ధనుంజయ గత 30 ఏండ్లుగా మనూర్ మండలం పరిధిలోని బోరంచ గ్రామంలో మంజీర నది తీరంలో గల వాటర్ ఫిల్టర్‌లో ఆపరేటర్ పనిచేసున్నాడు. అయితే ఆది వారం రాత్రి విధులు నిర్వహిస్తుండగా.. ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సోమవారం మధ్యాహ్నం సంజీవ్‌పేట్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.



అంబేద్కర్ జీవిత చరిత్ర కళారూపక ప్రదర్శనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జహీరాబాద్

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర, లక్ష్యాలు, ఆశయాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ కళ అకాడమీ వారితో నిర్వహించనున్న నాటక ప్రదర్శనను దిగ్విజయం చేయాలని సమతా సైనిక నాయకులు బాలరాజు, కళ్లెం రవి విజ్ఞప్తి చేశారు. రేపు(బుధవారం) సాయంత్రం 6 గంటలకు బస్టాండ్ పక్కన ఉన్న శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో కళారూపక (నాటక) ప్రదర్శన ఉంటుందన్నారు. కాబట్టి జహీరాబాద్ నియోజ కవర్గ ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యమకారులు, సంఘసంస్కర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు, రవికుమార్, శ్రీకాంత్, రాజు, గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

నవతెలంగాణ-జిన్నారం

భారతరత్న, కీర్తిశేషులు మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి జయంతి వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు వి. రాజ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాప్ రెడ్డి, నాయకులు దోమడుగు రమేష్, పుడూరు సుధాకర్, శ్రీనివాస్, ఎస్ వెంకటేష్, సీత రాజుయాదవ్, అశోక్, తాళ్లపల్లి అంజి, మున్నూరు నాగరాజు, ఇ.రాజు, పాలెపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా మల్లన్న స్వామిబండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతరలో భాగంగా సోమవారం మల్లికార్జునస్వామి బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ జాతరకు గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరై.. స్వామి వారి బండ్ల ఊరేగింపులో మరియు నాటక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు యాదవ్, గ్రామ సర్పంచ్ నర్సింలు, పెద్దగొల్ల రక్షణ్ యాదవ్, బడంపేటట మల్లేశ్, దండు అంజయ్య కే అశోక్, ఆలయ కమిటీ చైర్మెన్ అంజయ్య, రవి, కే మల్లేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కళకళలాడిన చర్చిలు.. ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-జహీరాబాద్

క్రిస్మస్ పండగ సందర్భంగా సోమవారం ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలతో నియోజకవర్గంలోని చర్చిలన్నీ కళకళలాడాయి. ప్రతీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి.. దేశం, రాష్ట్రం సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మెథడిస్ట్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనలో రెవరెండ్ బిషప్‌లు వివిధ రకాల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో ముఖ్య అతిథులుగా ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌లతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత నవీన్ కుమార్, నాయకులు నరసింహారెడ్డి, అశోక్, అప్పారావు, హనుమంతరావు పాటిల్ తదితరులు పాల్గొని క్రైస్తవ సహోదరి సహోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పండగ సందర్భంగా చర్చిలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించడంతో.. చర్చి ప్రాంగణాలంతా అహ్లాదకరంగా కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక మందిరాల వద్ద పోలీసులు భద్రత ఏర్పాట్లను చేశారు.

సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని మరనాత విశ్వాస సమాజం మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రెవరెండ్ పాస్టర్ జై. అమృత్ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసుక్రీస్తు బోధనలు తెలిపారు. దేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, కరోనా నుండి ప్రజలను కాపాడాలని ప్రార్థించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలు సంఘ పెద్దలు చంద్రయ్య, ఫణిందర్ ప్రసాద్, రవి, ప్రశాంత్ , సునందరావు , దీపక్, ప్రేమ్ కుమార్, శివకుమార్, చంటి, షద్రక్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో క్రిస్మస్ పండగను ఘనంగా జరిపారు. జోగిపేట పట్టణంలోని క్యాథలిక్ చర్చిలో ఫాదర్ ఫ్లోరియన్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారుగా 40 మంది లెప్రసి రోగులకు బట్టలను, మెడిసిన్ పంపిణీ చేశారు. చర్చిలో ప్రార్థనలు చేశారు. మరనాత విశ్వ సమాజం చర్చిలో ఫాదర్ సువర్ణ మాణిక్యం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జోగిపేట మున్సిపల్ 3వ వార్డు సభ్యుల ఉల్వాల మాధవి వెంకటేశం వితంతువులకు బట్టలను పంపిణీ చేశారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఏసుప్రభు ప్రేమతోనే ప్రపంచాన్ని జయించాడని మెథడిస్ట్ చర్చ్ సభ్యులు మనోహర్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని మెథడిస్ట్ చర్చ్‌లో క్రిస్టమస్ పండుగ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ.. ప్రేమ, దయ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా ఆనందోత్సాహాలతో సంబురాలు జరిపారన్నారు. కార్యక్రమంలో దేవదానం తదితరులు పాల్గొన్నారు.



హాజరైన ఎమ్మెల్యే సునీతారెడ్డి

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కాసాల, రెడ్డిపాలెం, ముచ్చర్ల, కొన్యాల, పన్యాల, హత్నూర తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ సంబురాలను ఘనంగా నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి.. సంగీత వాయిద్యాలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై.. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసాల ఆస్టరేట్ గురువులు, రెవరెండ్ టి సుధాకర్, పాస్టర్ కమిటీ సభ్యులు పాముల భాస్కర్, నాయకుడి ప్రభాకర్, సాకలి సుభాష్, చర్చి స్టువర్ట్ పాముల సాగర్, సంఘ పెద్దలు పెండ యాదయ్య, సాకలి విద్యాసాగర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే...

నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని బాబుమోహన్ కాలనీలో గల చర్చి వద్ద క్రిస్మస్ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం కేకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్.. ఎమ్మెల్యే మాణిక్యరావుతో కలిసి కేక్‌ను కట్ చేసి సంబురాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, నాయకులు యాకో బు, జహంగీర్, బాబి, రాములు నేత, షేక్ ఫరీద్ , మిథున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాణాపూర్ క్రిస్మస్ వేడుకలు..

బానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాణిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : గుమ్మడిదల మండల కేంద్రంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో జిల్లా రైతు సంఘాల సమైక్య ఉపాధ్యక్షులు మద్దుల బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మంద బలరాం రెడ్డి పాల్గొని కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయమన్నారు. మానవాళికి క్రీస్తు శాంతి సందేశం స్ఫూర్తిదాయకమన్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని వివిధ చర్చిలలో క్రిస్మస్ పండుగ ప్రార్థన ఆరాధనలో బాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బొల్లారంలోని వివిధ చర్చిల్లో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాంతి, సహనం, క్షమ మానవాళికి అందించిన సందేశమని, ఆయా బోధనలు అనుసరణీయమన్నారు. వివిద చర్చిల్లో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు సోదరీమణులు ఆయా చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని చిట్కుల్ పరిధిలోని బ్యులా చర్చి తో పాటు పలు చర్చిలలో మధు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు కేక్‌లను పంపిణీ చేశారు. బ్యులా చర్చ్ ఆధ్వర్యంలో కండరాల హీన సమస్యలతో బాధప డుతున్న వ్యాధిగ్రస్థులకు దుప్పట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సౌభ్రా తృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రైస్తవ సోదరులు, ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక చర్చిలో ప్రభుత్వం అందజేసిన క్రిస్మస్ కానుకలను స్థానిక కాంగ్రెస్ నేతలు క్రిస్టియన్ కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా మండల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యనగండ్ల నరేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొరబోయిన నరేష్, ప్రవీన్ మల్లేష్ , విష్ణుమూర్తి,వినోద్, అశోక్ ,బాల్ రెడ్డి పాల్గొన్నారు.

కంగ్టి : మండల కేంద్రమైన కంగ్టితో పాటు ఆయా గ్రామా ల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రార్థ నలు, ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మెథడిస్ట్ చర్చిలో కాంగ్రెస్ నాయకులు కాలే రాజు, విశ్వనాథ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాం క్షలుతెలిపారు.కార్యక్రమంలో గ్రామ క్రిస్టియన్లు పాల్గొన్నారు.

కోహిర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో గల చర్చిల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి.. గ్రామ ప్రధాన వీధుల గుండా ఏసుప్రభు పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. పండుగ సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బిలాల్పూర్ గ్రామంలో మెథడిస్ట్ చర్చ్‌లో క్రైస్తవ సోదరులు, గ్రామ సర్పంచ్ నర్సింలు భాస్కర్, మొగులయ్య, లాలయ్య, సెవెంత్ డే చర్చ్ సోదరులు సామిల్, దస్తప్ప, నర్సింలు, పెదపూలీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



కంగ్టి



సంగారెడ్డి



ఐడీఏబొల్లారం



పటాన్‌చెరు



జిన్నారం



సంగారెడ్డి



నారాయణఖేడ్‌రూరల్



జోగిపేట



గుమ్మడిదల



కోహిర్

'ప్రజా పాలన' నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ఈనెల 28వ తేదీ నుంచి వచ్చేనెల 6వ తేదీ వరకు అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రభుత్వం 'ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టిందని.. జిల్లా వ్యాప్తంగా అధికారులు గ్రామసభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లతో సోమవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంకావాలన్నారు. నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక అధికారుల బృందాలు ఏర్పాటు చేసి మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా పథకాల కోసం.. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిం చాలన్నారు. గ్రామ పంచాయితీ స్థాయిలో ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని.. ఆ గ్రామానికి అతనే బాధ్యత వహిచాల్సి ఉంటుందన్నారు. గ్రామ సభలో ఏర్పాటు చేసిన ప్రతి కౌంటర్ కు ప్రజా పాలన బోర్డు ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్దిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గ్రామ సభలు సజావుగా జరగాలని, ఆయా అధికారులు బృందాలు ఎలాంటి అలసత్వం వహించవద్దని హితవు పలి కారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా దరఖాస్తులు స్వీకరించాలని, దరఖాస్తుదారుల సౌకర్యార్థం కావాల్సిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. జనరల్ కౌంటర్లతోపాటు దివ్యాంగులకు, మహిళలకు సపరేటుగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు ఆయా గ్రామాల్లో, ఆయా మునిసిపాలిటీ వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయిం చి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిం చాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ముందు ప్రభుత్వ సందేశం వినిపించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీపీఓ సురేష్ మోహన్, డీఆర్ఓ నగేష్, మున్సి ప ల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీ డీవోలు, తహసీ ల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మనుషుల మధ్య ద్వేషాన్ని నింపిన మనుస్మృతి

రాజ్యాంగ రక్షణతోనే మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలి.. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి పత్రాలు దహనం

నవతెలంగాణ-సంగారెడ్డి



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని న్యూ బస్టాండ్ ఎదుట రోడ్డు పై 'మనుస్మృతి దహన దివస్' కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మనుస్మృతి గ్రంథ ప్రతులను దహనం చేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధ ంగా భారతదేశంలో సామాజిక అసమానతలను సృష్టించి.. వివక్షతల పెంపొందడానికి మను అధర్మ శాస్త్రమే మూలమన్నారు. అశాస్త్రీయమైన అమానవీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలన్నారు. ఈ దేశంలో నూటికి 90శాతం మందికి చదువు సంపదలు దూరం చేసి.. కేవలం10 శాతం మందికోసం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చిందన్నారు. మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ.. 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని మహాద్ పట్టణం చౌదార్ చెరువు మంచినీళ్ల పోరాటం ప్రారంభిస్తూ రాయగడ్ జిల్లాలో వేలాది మందితో కలిసి దహనం చేశారన్నారు. అదే సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా మనుధర్మ శాస్త్రానికి ప్రజలు నిప్పు పెడతారన్నారు. అసంబద్ధమైన, అనాగరికమైన ఆలోచనల ద్వారా వేల ఏండ్లుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతి మాత్రమే అన్నారు. భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి.. దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు. దాని దుష్పలితాలు నేటికి అనేక అసమాన తలకు మూలాలుగా కొనసా గుతున్నాయన్నారు సకల సంపదలను మెజార్టీ ప్రజలకు నిషేదించిన మనుస్మృతి భావాలను తుద ముట్టించకపోతే ఈ దేశ ప్రజలు వేల ఏండ్లుగా అను భవిస్తున్న అన్ని రకాల వివక్షతలు అసమానతలు దోపిడీ వంశపారంపర్యంగా కొనసాగి కొందరు కోటీశ్వర్లుగా, కోట్లాది మంది బికార్లుగా శాశ్వత ంగా నిలబడే ప్రమాదం ఉందన్నారు. మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను,ఇప్పుడు విస్తృతం గా ప్రభావితం చేస్తుంధన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడటానికి, దోపిడివ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అన్నారు. చట్టం ముందు అందరూ సమానులు లేనన్న భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి.. మనుస్మృతి ఈ దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలు చేస్తున్నా యన్నారు. మన స్మృతి భావజాలాన్ని మట్టిలో పాతేసి రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బాలరాజు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు మహేష్ కుమార్, దత్తు, సాయిలు, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఏసుక్రీస్తు ఆశీర్వాదాన్ని అందుకున్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కోసి పండగ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని అన్నారు. తాను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొట్టమొదటిది క్రిస్మస్ పండుగ అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ యేసుక్రీస్తును ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రూబెన్ ప్రత్యేకంగా కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిందం సబితా రవీందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, వార్డు సభ్యుడు జీవన్, పార్టీ నాయకులు రోమాల రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చర్చి శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-మెదక్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ చర్చి వందేళ్ల పండుగకు ముఖ్య మంత్రిని ఒప్పించి మెదక్ చర్చికి ఆహ్వానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.



శ్రీ కాళీమాత దేవాలయ శంకుస్థాపన మహోత్సవం

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి మన్నె వారి జలాల్పూర్ గ్రామ శివారులో సోమవారం శ్రీ కాళీ మాత దేవాలయ శంకుస్థాపన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కావేరి సుశీల సత్యనారాయణ ఆధ్వర్యంలో వీర బ్రహ్మ వీర ధర్మజ స్వామి సిద్దిపేట, పరంజ్ఞానానంద మహారాజు దేవిక కనకాల గురుమాత, సంఘ సేవకురాలు శారదలు శంకుస్థాపన మహోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఎంపీపీ స్వరూపా నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, సర్పంచి రంగి లత కృష్ణ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పరంజ్ఞానానంద మహారాజు భక్తులను ఉద్దేశించి ప్రవచనాలను వినిపించారు. మానవుని జీవితం మహోన్నతమైనదని, ఉత్కృష్టమైనదన్నారు. మానవుడైన దానవుడిగా జీవించి జీవితాన్ని పరిపుష్టిగా చేసుకోవాలన్నారు. తోటి మానవునికి మేలు చేయకపోయినా సరే కీడు మాత్రం తలపెట్టక జీవిత గమ్యాన్ని చేరుకోవాలన్నారు. రాష్ట్రంలోని ఎక్కడలేని విధంగా వెల్దుర్తి మండల పరిధిలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామ శివారులో కాళీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించడం మహోన్నతమైనదన్నారు. నిత్య దూప దీప నైవేద్యాలకు మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా అందరి కృషి ఫలితంగా జరిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాళీమాత మందిర వ్యవస్థాపకులు విఠలేశ్వర భజన మండలి సభ్యులు జలాల్పూర్ గ్రామ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు హెూమం, ఒడిబియ్యాలు, గోమాత పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

మృతుడి కుటుంబానికి బీమా చెక్కు

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధి గ్రామమైన శేరిపల్లిలో సోమవారం మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చెప్యాల గంగారాం ఏడు నెలల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందారు. మృతుని కుటుంబానికి రెండు లక్షల పార్టీ సభ్యత్వ భీమా చెక్కును పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని, వారి కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. ఇటీవల కాలంలో దాదాపు ఏడుగురు కార్యకర్తలు మృతి చెందారని, వారందరికీ కూడా పార్టీ సభ్యత్వ బీమాను అందజేశామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా తీర్పును గౌరవిస్తూ ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని ఫలాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని అదే స్థానంలో ఉంచి ప్రజల కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, చిన్న శంకరంపేట మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, పార్టీ ఉపాధ్యక్షుడు బాగా రెడ్డి, శేరిపల్లీ గ్రామ సర్పంచ్ చెప్యాల మల్లేశం, మీర్జాపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ మాధవి రాజు, రైతు బంధు మండల అధ్యక్షుడు లక్ష్మా రెడ్డి, వైస్ ఎంపిపి సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ భాగ్య లక్ష్మి, రమేష్ యాదవ్, వార్డు సభ్యులు మేకల శ్రీనివాస్, నాగరాజు, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు గొండా స్వామి యాదవ్, శ్రీనివాస్, అరుణ్ యాదవ్, రమేష్, అజయ్ గౌడ్, ప్రభాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణంలో పాలక వర్గం అలసత్వం

ప్రమాదభరితంగా మారిన పిల్లర్ గుంతలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నూతన గ్రామ పంచాయితీని నిర్మించడంలో పాలకవర్గం అలసత్వం వహిస్తుండడంతో నిర్మాణం కోసం తీసిన పిల్లర్ గుంతలు ప్రమాదాలకు నెలవుగా మారింది. పాలక వర్గం స్పందించి త్వరగా గ్రామపంచాయితీ భవనం నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో గత మూడు నెలల క్రితం నూతన



గ్రామపంచాయితీ భవనం మంజూరు కాగా సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పాలక వర్గం నిర్మాణానికి భూమి పూజ చేసి పిల్లర్‌ల ఏర్పాటు కోసం గుంతలను కూడా తీశారు. అయినప్పటికి ఇప్పటి వరకు భవనాన్ని నిర్మించక పోవడంతో తీసిన గుంతలు ప్రమాదభరితంగా మారాయి. కాగా ఇప్పటికే ఒక పశువు కూడా గుంతలో పడింది. అయినప్పటికి పాలక వర్గం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదభరితంగా మారిన గుంతలను నిర్మించేవరకైనా పూడ్చేయాలని లేదా త్వరగా భవన నిర్మాణాన్ని చేపట్టి ప్రమాదాన్ని నివారించాలని కోరుతున్నారు.



కాంట్రాక్టర్‌లు ముందుకు రావడంలేదు
త్వరలోనే పనులను ప్రారంభిస్తాం
సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్

నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణంపై సర్పంచ్‌ను వివరణ కోరగా త్వరలోనే పనులను ప్రారంభిస్తామని, కాంట్రాక్టర్‌లు ముందుకు రాకపోవడంతోనే పనులు ఆలస్యం అవుతున్నట్టు తెలిపారు. భవన నిర్మాణానికి గ్రామంలోని సర్వే నం.144లో యజమాని పంచాయితీకి భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారన్నారు. దాంతో మూడు నెలల క్రితం భవన నిర్మాణానికి భూమి పూజ చేసినట్టు తెలిపారు. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయన్నారు. తరువాత నూతన ప్రభుత్వం ప్రమాణ స్వీకారం కోసం మరో నెల పదిహేను రోజులు గడిచిపోయాయని తెలిపారు. కాంట్రాక్టర్‌లు ఎవరు ముందుకు రావడం లేదన్నారు. తామే నిర్మాణం చేద్దామంటే గతంలో చేసిన పనుల బిల్లులే ఇప్పటి వరకు రాలేదని సర్పంచ్ మమత రవిముదిరాజ్ తెలిపారు. త్వరలోనే కాంట్రాక్టర్‌కు అప్పగించి పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రజాపాలనకు అధికారులు సిద్ధం కావాలి

టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-మెదక్

ఆరు గ్యారంటీల అమలుకు అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజాపాలనకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరు సిద్ధంగా ఉండాలన్నారు. నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను నియమించి, మహాలక్ష్మి , గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం, 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు, రెండు విడతలుగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు, ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో అర్హులైన లబ్దిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు, మహిళలకు పురుషులకు వేరువేరుగా క్యూలైన్లల్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు ప్రతి గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ముందు ప్రభుత్వ సందేశం వినిపించి కార్యక్రమాలను ప్రారంభించాలన్నారు. గ్రామస్థాయిలో, గ్రామపంచాయతీ, పట్టణ స్థాయిలో వార్డు ఆఫీసులలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీల సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా క్రిస్మస్ వేడుకలు







నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఇండిపెండెన్స్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను కేకు కట్ చేసి చర్చి పాస్టర్ కాంతి రాజు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ప్రార్థనలు చేయడం ప్రారంభించారు. చిన్నపిల్లల చేత డ్యాన్సులు చేయించి ప్రత్యేక బహుమతులను అందజేశారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో కాంగ్రెస్ కార్యకర్తలు కేకు తీసుకొచ్చి కట్ చేశారు. పాస్టర్ కాంతి రాజు మాట్లాడుతూ ఏసుప్రభు పుట్టినరోజును క్రిస్మస్ వేడుకగా చేసుకుంటారన్నారు. ఉదయం 4 గంటల నుంచి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ప్రజలందరు శాంతియుతంగా జీవించాలని కోరారు. ఏసుప్రభు దీవెనలు అందరిపై చల్లగా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, చల్మేటి నరేందర్, శ్రీకాంత్ గౌడ్, పంజా బాబు, బండారి లక్ష్మీనరసింలు, కొమ్మాట నాగరాజు, సామల రమేష్, జీడి భూమా గౌడ్, బండారి దుబ్బరాజు, యోహాన్, బండార్ రాజు, ఫంగ ప్రవంతి, వినోద, బండారి అనిత, చంద్రకళ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-హవేలీఘనాపూర్

హవేలీ ఘనపూర్ మండలంలోని బూర్గుపల్లి, సర్దన, సుల్తాన్ పూర్, గాజిరెడ్డిపల్లి, రాజిపేట్, తిమ్మాయిపల్లి, కొత్తపల్లి జక్కన్నపేట్, పోచమ్మ రాల్, గంగాపూర్ గ్రామాల్లో క్రిస్టమస్ పండగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. హవేలీ ఘనపూర్‌లో క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరాల్లో కేకులు కట్ చేసి ఒకరికొకరు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. హవేలీ ఘనపూర్ సీజీఎం చర్చిలో పాస్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణి చేశారు. శాలిపేట గ్రామంలో మహిళలకు చీరలు అందజేశారు సిజిఎం చర్చికి గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు బాయికాడి ప్రభాకర్ సహాయంతో చర్చికి గంటను ఏర్పాటు చేశారు. సర్పంచ్ సవిత శ్రీకాంత్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. బూరుపల్లి గ్రామంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపిటిసి అర్చన శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల సిద్ధగిరి గౌడ్, వార్డు సభ్యులు లెంక రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా, ఆదిల్ పాషా, రిజ్వాన్, వెంకట్,అరికెల బాలరాజ్, సత్యనారాయణ, రాజారత్నం, తొగరి సామెల్, రత్నయ్య, గుర్రాల కిష్టయ్య ,రాజు తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లోని ప్రార్థన మందిరాల్లో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు పాస్టర్లు బైబిల్‌లోని ఏసుక్రీస్తు గురించి, ఆయన సూచించిన సత్మార్గాలను చదివి వినిపించారు. ఏసుక్రీస్తు బోధనలను బోధించారు. భూలోకంలో కొన్ని తరాలలో పాపం నిండుకొని ఉండి ప్రళయం సంభవిస్తుందన్నారు. ఇప్పుడు మన కండ్ల ముందట అగ్ర రాజ్యాల్లో ప్రళయం సంభవిస్తుందని ముందుగానే యేసుక్రీస్తు గ్రంథాల ద్వారా ప్రజలకు తెలియపరచడం జరిగిందన్నారు. మానవుడు పాప కార్యాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు రాక తప్పదన్నారు. చర్చీలలో జీసస్ కీర్తనలు, పాటలు ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు ఆప్యాయతగా పలకరింపుతో ఆహ్లాద వాతావరణం ఏర్పడింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి



నవతెలంగాణ-నార్సింగి

మాజీ ప్రధాని వాజపేయి 99వ జయంతిని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో దేశం చాలా అభివృద్ధి చెందిందన్నారు. అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిన నాయకుడని, నేతలు వాజ్‌పేయి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు టీ సత్య పాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు గురుపాదం, యెన్నం లింగారెడ్డి, కుమ్మరి నర్సింలు, నరేష్, సత్యనారాయణ, మల్లిఖార్జున్, సిద్ది రాములు, శ్రీనివాస్, అఖిల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, స్వామి రెడ్డి, శ్రీనివాస్, చరణ్, నిహాంత్ రెడ్డి, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలను జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాజ్‌పేయి అమర్ రహే, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి బీజేపీకి అనేక సేవలందించారు పార్టీకి కట్టుబడి నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. దేశం కోసం బ్రహ్మచారిగా ఉండి దేశానికి అనేక సేవలందించారన్నారు. వాజ్‌పేయి భారతదేశానికి అట్టడుగు వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించుకున్నారన్నారు. భారత దేశానికి పాకిస్తాన్‌కు యుద్ధం జరిగి కార్గిల్ యుద్ధంలో భారతదేశం విజయం సాధించడంలో ప్రధాని వాజ్‌పేయి కృషి ఎంతో ఉందన్నారు. ప్రధాని సడక్ యోజన పథకం ద్వారా ప్రతి పల్లెకు సడక్ ఏర్పాటు చేయాలని పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అంత్యోదయ అన్న యోజన పథకాన్ని పేదవారికి బియ్యాన్ని అందించే పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, మెకానిక్ రాజ్ రెడ్డి, మహంకాళి నరేష్, జి పి స్వామి తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ పండుగను సంతోషంగా చేసుకోవాలి



ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ ట్రెజరర్, సెక్రెటరీలు సంపత్, శాంసన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల నిర్వాహక బృందం ఎమ్మెల్సీని సాదరంగా ఆహ్వానించింది. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు ఏసుప్రభు జన్మదినమైన క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రభువు యేసు చెప్పిన బాటలోనే పయనిస్తూ ఆధ్యాత్మిక ధోరణిలో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. మెదక్ సీఎస్ఐ చర్చ్‌ను మెదక్ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు పవిత్ర ప్రదేశంగా భావిస్తారన్నారు. అందుకే అన్ని మతాల ప్రజలు చర్చ్‌ను సందర్శించి ప్రార్థనలు చేస్తారని, ఇంత గొప్ప చారిత్రాత్మక చర్చి మెదక్ ప్రాంతంలో ఉన్నందుకు గర్వ కారణమన్నారు. చర్చి కమిటీ సెక్రటరీ శాంసన్, కమిటీ సభ్యులు, బిషప్‌లు, సర్పంచులు దేవాగౌడ్, మహిపాల్ రెడ్డి శ్రీను నాయక్ బీఆర్ఎస్ నాయకుడు జైపాల్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం | 26 డిసెంబర్ 2023 | www.navatelangana.com

నంగునూరుకి చేరిన అయోధ్య అక్షింతలు



నవతెలంగాణ-నంగునూరు

అయోధ్యలో జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో సోమవారం నంగునూరు మండల కేంద్రానికి అయోధ్య అక్షింతలు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ స్తులు భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలతో తలంబ్రా లను ఊరేగింపుగా శ్రీ వెంకటేశ్వర ఆలయానికి తరలించారు. అనంతరం రామ భక్తులు రాగుల వీరా రెడ్డి, హనుమంత రెడ్డి, భగవాన్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, వేణులు మాట్లాడుతూ గ్రామా నికి చేరిన తలంబ్రాలు వచ్చేనెల ఒకటి నుంచి పదవ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలకు ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తలంబ్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ వారి ఇష్ట దైవం దగ్గర పెట్టాలన్నారు. 22వ తేదిన అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం అనం తరం తలంబ్రా లను కుటుంబ సభ్యులు అక్షింతలుగా వేసుకొని శ్రీరాముని ఆశీస్సులు పొందాలని సూచించారు.

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలి

మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలోని సమీకృత మార్కెట్లో ఈనెల 27న నిర్వహించే ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా తెలుగు సంఘం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. యశోద సూపర్ స్పెషాలిటీ డాక్టర్లను ప్రత్యేకంగా తీసుకొస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గుండె పరీక్షలు, ఇతర సలహాలను అందిస్తామన్నారు. గుండె, క్యాన్సర్, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, యూరాలజీ, మహిళా, పిల్లల, చర్మ, నేత్ర, దంత వైద్య నిపుణులు, జనరల్ సర్జన్, జనరల్ ఫిజీషియన్ తదితరులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. షుగర్, రక్తపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత మేఘ వైద్య శిబిరానికి లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, గజ్వేల్ మహతి, గజ్వేల్ మెద, గజ్వేల్ విష్టం, గజ్వేల్ ప్రజ్ఞ, గజ్వేల్ రాయపోల్ తదితరులు సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు.

పుట్టిన గడ్డపై మద్దూరి మమకారం

- అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిన బయ్యారం

నవతెలంగాణ-గజ్వేల్

తనకు జన్మనిచ్చిన గ్రామాన్ని గజ్వేల్ చిత్రపటంలో పెట్టాలని తపనతో సర్పంచ్‌గా ఎన్నికైన సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. పుట్టిన గ్రామంపై ఆయన మమకారం అంతాఇంత కాదు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారు. అప్పటి ప్రభుత్వం కృషితో కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారు. గ్రామపంచాయతీగా బయ్యారం ఆవిర్భం నుండి చాలామంది సర్పంచులు ఎన్నికయ్యారు. ఈస్థాయిలో అభివృద్ధి మాత్రం చేయలేకపోయారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి కృషితో బయ్యారం గ్రామాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారు. గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బయ్యారం గ్రామంలో అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ రూపు రేఖలు మారాయి. గ్రామ రూపు రేఖలు మారడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అన్ని వర్గాలకు



ప్రాధాన్యత ఉండేలా కుల సంఘాల భవనాలను, ప్రభుత్వ పాఠశాల అదనపు గదులను, అంగన్వాడి కేంద్రం, ప్రతి గల్లీలో సిసి రోడ్లు, మురికి కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేశారు. గ్రామంలో రోజు ఇంటింటికి చెత్త సేకరణ, శుద్ధి చేసిన మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ, చౌరస్తా నుంచి గ్రామంలోని రెండు వరుసల రోడ్డు నిర్మాణం, హరితహారం లో మొక్కల పెంపకం చేపడుతున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి కావడంతో ఇటీవల ఎన్నికల ముందు గత ప్రభుత్వంలో ఉన్నమంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అభివృద్ధి పనులను ప్రారంభించారు.

అభివృద్ధి పనులు ఇలా..

గ్రామంలో రూ 60 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, కోటి రూపాయలతో ఫంక్షన్ హాల్, రూ15 లక్షలతో గ్రంథాలయం, రూ 28 లక్షలతో అంబేద్కర్ భవనం, రూ 28 లక్షలతో కురుమ కమ్యూనిటీ భవనం, రూ 8 లక్షలతో సిటిజన్ భవనం, మరో ఎనిమిది లక్షలతో డిజిటల్ తరగతులు గదులు, రూ 45 లక్షలతో గ్రామంలో గల్లి గల్లి కి సిసి రోడ్లు, రూ 40 లక్షలతో మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. గజ్వేల్ నుంచి బయ్యారం వరకు రూ 1.20 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణపు నిధులు మంజూరయ్యాయి. బయ్యారం గజ్వేల్ మధ్యన కల్వర్టు బిర్జి పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తారు. ఇటీవల రూ 15 లక్షలతో రెడ్డి భవనం,



పంచాయతీ భవనానికి అదనంగా మరో 15 లక్షలు, ఫంక్షణాల ప్రహరీ గోడ కోసం మరో ఐదు లక్షలు ప్రభుత్వం కేటాయించింది. మరిన్ని అభివృద్ధి పనులు గ్రామంలో పూర్తయ్యాయి. కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు పూర్తికావడంతో బయ్యారం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని చెప్పాలి.

నన్ను గెలిపించినందుకు రుణం తీర్చుకున్న

గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో నన్ను సర్పంచిగా గెలిపించినందుకు అభివృద్ధి చేసి కొంత రుణం తీర్చుకున్నా. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పుడు మంత్రి హరీష్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం వల్ల అభివృద్ధి సాధ్యమైంది. అదేవిధంగా గ్రామ ప్రజలు అభివృద్ధికి సహకరించడం వల్లే సాధ్యమైంది. తన హాయంలో ఈ ఐదేళ్లలో ఇంతటి అభివృద్ధికి సహకరించిన పెద్దలకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు.



- మద్దూరు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్



గత ప్రభుత్వ పాపమే కవిత మృతి

సర్పంచ్ మల్లం రాజు



నవతెలంగాణ-గజ్వేల్

గత కెసిఆర్ ప్రభుత్వ పాపమేతోనే నీరుడి కవిత మృతి చెందిందని గజ్వేల్ మండలం కొలుగూరు సర్పంచ్ మల్లం రాజు అన్నారు. సోమవారం నీరుడి కవిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి మిగతా శాఖల్లో విలీనం చేసిన ఉద్యోగులకు ఆరు నెలలుగా జీతాలు రాకపోవడం వల్ల వారి కుటుంబాలు ఎలా జీవిస్తాయని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ వీఆర్ఏలను పట్టించుకోకుండా వారికి జీతాలు ఇవ్వకుండా కష్టాలకు గురి చేయడం వల్లే కవిత చనిపోయిందని మండిపడ్డారు. కవిత భర్త భాస్కర్ వీఆర్ఏగా పనిచేసి రోడ్డు ప్రమాదంలో విధుల్లో ఉండగానే మృతి చెందారని గుర్తు చేశారు. కవిత కూడా విధుల్లో ఉండగానే మృతి చెందడం బాధాకరమన్నారు. కవిత కుటుంబాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ముగ్గురు పిల్లల పేరిట రూ.25 లక్షల చొప్పున డిపాజిట్ చేయాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగులను నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు.

వికలాంగులకు అండగా కేసీఆర్

ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

వికలాంగులకు అండగా ఉన్న నాయకుడు కెసిఆర్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. లయన్స్, అలాయన్స్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు అభయ జ్యోతి ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మానసిక వికలాంగుల పట్ల మానవతా హృదయాన్ని చాటుకున్న నేత కెసిఆర్ అని, వికలాంగులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చిన ఘనత తమదని అన్నా రు. ఇప్పుడున్న ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తామన్నారని, వెంటనే ఇవ్వాలని కోరారు. అభయ జ్యోతి, లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నీరుడి కవిత కుటుంబాన్ని ఆదుకోవాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్లస్వామి

నవతెలంగాణ-గజ్వేల్



'గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏలను వివిధ శాఖలకు బదిలీ చేసింది. వారికి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసింది. దీంతో కొల్గూర్ గ్రామానికి చెందిన నీరుడి కవిత మనోవేదనకు గురై మరణించింది. కవిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి' అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కవితకు ఆరు నెలల నుండి జీతం ఇవ్వకపోవడంతో అప్పుల పాలయ్యారని, ప్రయాణ ఖర్చు లు, కుటుంబ పోషణకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాన్ని నెట్టుకొచ్చారన్నారు. ఈ ప్రభుత్వమైనా కవిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

అధికారం మార్పిడితో పడిపోయిన రియల్ దందా

- తలలు పట్టుకుంటున్న రింగు లీడర్లు
- రియల్ వ్యాపారంపై ప్రభుత్వం ఉక్కు పాదం





నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం తిరిగి మూడోసారి రాకపోవడంతో రియల్ దందాకు జీరోస్థితి వచ్చిందని రియల్ రింగు లీడర్లు తలలు బాదుకుంటున్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు కొనుగోలు చేసిన భూములు, ప్లాట్ల ధరలు అమాంతం పడిపోవడంతో సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, వర్గల్, ములుగు, జగదేపూర్, సిద్దిపేట తదితర మండలాల్లో జీరో స్థితి వచ్చిందని రియల్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులు చర్చించుకోవడం కనిపించింది. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం తిరిగి మూడోసారి కూడా వస్తుందని ఆశించి ఇక్కడ ప్రాంతంలో వందలాది ఎకరాల భూమిని క్రయవిక్రయాలు జరిపారు. వేలాది ప్లాట్లను క్రయవిక్రయాలు నిర్వహించారు. ఎన్నికలు ముగిసి సుమారు నెల రోజులకు వస్తున్నా రియల్ వ్యాపారం పుంజుకోవడం లేకపోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రియల్ వ్యాపారంపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించడంతో ప్రభావం చూపుతోంది. ఎమ్మెల్యేల స్థాయి నాయకులు రియల్ వ్యాపారంలో తల పండిన నాయకులుగా వర్ధిల్లుతున్న సమయంలో ప్రభుత్వం ప్రభుత్వ భూములను ఇతర భూములను క్రయవిక్రయాలు ఇప్పుడే జరపవద్దని ఆదేశించడంతో రియల్ వ్యాపారుల నోటిలో మట్టి పడ్డది. ధరణి వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములు ప్రైవేట్ భూములుగా మారినట్లు గతంలోనే రేవంత్‌రెడ్డి ఆరోపాలు చేయడం ఇప్పుడు ఆయనే ముఖ్యమంత్రి కావడంతో మరింతగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ధరణి స్థానంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూమాత అనే వెబ్సైట్‌ను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఎవరికీ అన్యాయం జరగదని ప్రభుత్వ భూములు ప్రైవేట్ భూములుగా మారే అవకాశం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకం పెట్టుకున్నారు. ఆరు నెలల క్రితం ములుగు మండలం లో మూడెకరాల వ్యవసాయ భూమిని 88 లక్షలకు ఎకరాచొప్పున కొనుగోలు చేసిన వ్యక్తికి ఇప్పుడు ఒక ఎకరం 43 లక్షలు అడుగుతున్నట్లు సమాచారం. ఒక్కొక్క ఎకరంలో 40 లక్షలు లోటు వస్తుందని ఆ రియల్ వ్యాపారం చేస్తున్న వ్యక్తి ఏం చేయాలో దోచడం లేదు. గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి సమీపంలో రెండు ఎకరాల వ్యవసాయ భూమిని ఒక రియాల్టర్ ఎకరం 35 లక్షల చొప్పున కొనుగోలు చేయగా ప్రస్తుతం 15 లక్షలకు అడుగుతున్నట్లు గజ్వేల్ ప్రధాన చౌరస్తాలో గత 20 రోజులుగా చర్చ జరుగుతుంది. గజ్వేల్ పట్టణంలో ఒక రియల్ వ్యాపారి ఒక వెంచర్ను 13 ప్లాట్లు లో ఒక్కొక్క గజం 18 వేలకు కొనుగోలు చేయగా అదే వెంచర్లో ప్రస్తుతం 11 వేలకు గజం చొప్పున అడుగుతున్నట్లు ఆ వెంచర్ యజమాని చెప్పుకొచ్చారు. వర్గల్ మండలం తునికి కాల్సా వద్ద ఆరు ఎకరాల వ్యవసాయ భూమిని రైతు వద్ద ఎకరాకు 62 లక్షలకు కొనుగోలు చేసిన రియల్ వ్యాపారి ఆ రైతుకు కొంత డబ్బు చెల్లించారు. అదే భూమిని మూడో వ్యక్తికి చేతులు మారడంతో 45 లక్షల చొప్పున ఇవ్వాలని అడగడంతో సుమారు ఒక్కొక్క ఎకరంలో 15 లక్షల నష్టపోతున్నట్లు రియల్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులు చర్చించుకోవడం కనిపించింది. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో రియల్ వ్యాపారం కొంతవరకు మూడు పువ్వులు ఆరు కాయలుగా ముందు సాగిన రియల్ వ్యాపారం ఒక్కసారిగా పడిపోవడంతో ఆ వ్యాపారిని నమ్ముకున్న మధ్యవర్తులు కొంత వరకు నష్టపోయినట్లు చెబుతున్నారు. రియల్ వ్యాపారం తగ్గడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయం కూడా క్రయవిక్రయాలు తగ్గినట్లు తెలుస్తోంది. గజ్వేల్ ,సిద్దిపేట్, దుబ్బాక, హుస్నాబాద్ తదితర రెవెన్యూ డివిజన్ పరిధిలో రియల్ వ్యాపారాలు తగ్గుముఖం పండినట్లు వ్యాపారుల ద్వారా సమాచారం. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై రియల్ వ్యాపారం పరిస్థితి ఎక్కడికి దారితీస్తుందో వేచి చూడాలి మరి..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని షాలేం ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 150 మంది భక్తులు పాల్గొన్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.

జనవరి 11 నుంచి మెగా కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలో 49వ జూనియర్ కబడ్డీ రాష్ట్రస్థాయి ఛాంపియన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి చిన్న సంతోష్ కుమార్, శివకుమార్ తెలిపారు. సోమవారంవారు మాట్లాడుతూ గజ్వేల్ సమీకృత కార్యాలయాల సమీపంలో ఉన్న గ్రౌండ్‌లో జనవరి 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 33 జిల్లాల నుంచి బాలురు, బాలికలు 68 జట్లు, వెయ్యిమంది రాష్ట్ర జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారులు, మరో వంద మంది రాష్ట్ర జాతీయ స్థాయి కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొంటారని వారు తెలిపారు. రాత్రి, పగలు కొనసాగే ఈ క్రీడలకుగాను అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి కబడ్డీ జట్టు కబడ్డీ నియమ నిబంధనకు లోబడి ఉండాలన్నారు. సంక్రాంతి పండుగ కనువిందుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలు, బోనఫైడ్ గానీ పదవ తరగతి మెమోతోగాని హాజరు కావాలని వారు తెలిపారు.

అనాథ పిల్లలను ఆదుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

అనారోగ్యం కారణంగా మహిళ వీఆర్ఏ గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో మృతి చెందిన నీరుడి కవిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పల్లవి ప్రశాంత్ సొంత గ్రామం కాబట్టి ఆయన సహాయం చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరారు. సోమవారం వారు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో మైసయ్య లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్సీ



నవ తెలంగాణ-గజ్వేల్

మండలంలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యురాలు సిద్ధోళ్ల బాలవ్వ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మద్ది రాజిరెడ్డి, రమేష్ గౌడ్, నిజామోద్దీన్, నిమ్మ రమేష్, ముత్యం గౌడ్, రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

గర్భిణులను అక్కున చేర్చుకుంటున్న మాతాశిశు జిల్లా ఆసుపత్రి







నవతెలంగాణ -గజ్వేల్

తెలంగాణ ప్రాంతంలోని మాతా శిశు జిల్లా ఆస్పత్రి అప్పటి ప్రభుత్వం గజ్వేల్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని రూ.29 కోట్లతో నిర్మించారు. కరీంనగర్ నుండి హైదరాబాద్ వరకు ప్రధాన రోడ్డు మార్గంగా ఎక్కడ మాతా శిశు జిల్లా ఆస్పత్రి అందుబాటులో లేకపోవడం వల్ల అప్పటి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో ఆసుపత్రిని గజ్వేల్లో ఏర్పాటు చేశారు. ఐరిస్క్ కేంద్రం ఏర్పాటు నుండే గర్భిణులు ఆపరేషన్ల కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బారులు తీరడం ప్రారంభించారు. రోజుకు 15వరకు ఆపరేషన్లు చేస్తున్నారు. నార్మల్ డెలివరీ కూడా10 ఇక్కడనే కావడం వల్ల స్థానిక వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు చేస్తున్నారు. అంతేకాకుండా బి సి జి ఇంజక్షన్ కోసం చిన్నారులను మరో 10 మంది వరకు ఇక్కడికి తీసుకొస్తున్నారు. శుక్రవారం, సోమవారం 200 మంది గర్భిణీ స్త్రీలు వచ్చి పరీక్షలు నిర్వహించుకుంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గం కాకుండా దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్, కొమరవెల్లి, చేర్యాల, తూప్రాన్ ,మనోహరాబాద్, తొగుట, దౌల్తాబాద్, మిరుదొడ్డి, రాయపోల్, జగదేవ్పూర్ తదితర మండలాలతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి, కొండాపూర్ మండలాల నుండి కూడా భారీ సంఖ్యలో గర్భిణీ స్త్రీలు గజ్వేల్ మాతా శిశు ఆసుపత్రికి రావడం కనిపిస్తుంది. అంతేకాకుండా మెదక్ జిల్లా నర్సాపూర్, చేగుంట, రామాయంపేట తదితర మండలాల నుండి భారీ సంఖ్యలో గర్భిణీ స్త్రీలు వచ్చి టెస్టులు ఆపరేషన్ చేయించుకుంటున్నారు. వంద పడకల జిల్లా ఆసుపత్రి చిన్నారులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల ముందు అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ఈ ఆసుపత్రిని ప్రారంభించారు. ఆస్పత్రి లో ఆపరేషన్లు, ఆరోగ్య పరీక్షలు వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో చేస్తున్నట్లు ఆసుపత్రికి వస్తున్న ఆసుపత్రికి వస్తున్న గర్భిణీ స్త్రీల బంధువులు తెలిపారు. గజ్వేల్ మాతా శిశు సంక్షేమ జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ రామ్, జ్యోతి, శాంతం రెడ్డి, డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి, శ్రీలత తదితర వైద్యులు ఇక్కడ సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం ఆపరేషన్లు, ఆరోగ్య పరీక్షలు చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీల ప్రసవన తగ్గినట్లు ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది ద్వారా తెలుస్తుంది. గజ్వేల్ పట్టణంలో జనరల్ జిల్లా ఆసుపత్రి తో పాటు జిల్లా చిల్డ్రన్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం వల్ల గజ్వేల్ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం కనిపిస్తుంది. ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ లో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారని దీనితో మంచి వైద్య సేవలు అందుతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. జిల్లా చిల్డ్రన్ ఆసుపత్రిలో మరిన్ని వైద్య పోస్టులు అవసరమండగా త్వరలోనే భర్తీ చేసే అవకాశం ఉందని సూపర్డెంట్ సాయికిరణ్ తెలిపారు.

కొండా సురేఖను కలిసిన టీపీసీసీ వైస్ చైర్మెన్



నవతెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జిగా నియమితులైన అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సోమవారం సచివాలయంలో టీపీసీసీ వైస్ చైర్మెన్, ఉమ్మడి మెదక్ జిల్లామైనార్టీ ఇంచార్జి కలిమోద్దీన్ అహ్మద్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వహబ్, ఎన్ఎస్‌యూ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్షద్, మైనార్టీ సిద్దిపేట జిల్లా కో ఆర్డినేటర్ ఇమ్రాన్ అలీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్తక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని స్నేహ చికెన్ సెంటర్ నడిపే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం... ఇప్పకాయల మల్లేశం(38) అంతకపేట గ్రామస్తుడు. ఈయన అక్కన్నపేటలో స్నేహ చికెన్ సెంటర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే ఆదివారం ఉదయం 6 గంటలకు చికెన్ సెంటర్‌కు వెళ్లి రాత్రి 9 గంటల వరకూ ఇంటికి రాలేదు. దీంతో అతని భార్య ఇప్పకాయల స్వాతి రాత్రి 10 గంటల సమయంలో మరిది గబ్బెట రాజుకు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే ఆయన చికెన్ సెంటర్‌కు వెళ్లి చూడగా మల్లేశం చనిపోయి ఉన్నాడు. వెంటనే రాజు ఆమెకు ఫోన్ చేసి విషయం తెలియజేశారు. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివేక్ తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- బీమా చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ-కల్హేర్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నిజాంపేట మండలంలోని రామ్ రెడ్డి పేట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్త దిడ్డి బేతయ్య గత కొద్ది రోజుల కింద ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించారు. అతని కుటుంబ సభ్యులు దిడ్డి పోశెట్టికి బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉంది. రూ.రెండు లక్షల బీమా చెక్కును సోమవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఖానాపూర్‌కె గ్రామంలో అందజేశారు. కార్యక్రమంలో కూతురు శ్రేయరెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వర్, అశోక్, దిడ్డి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -రాయపోల్

రాయపోల్ మండల్ ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్ మామ కల్లూరి బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఎంపీపీ భర్త కల్లూరి శ్రీనివాస్ అనారోగ్యానికి గురై చికిత్స పొందిన అనంతరం ఇంటి దగ్గర కొలుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కల్లూరి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, గ్రామ అధ్యక్షులు బాల్ నర్స్, నాయకులు సత్యం, యాదగిరి గౌడ్, మధు పాల్గొన్నారు.

కుల వివక్షకు మూలం మనుధర్మమే

- మనుస్మృతి దహనం చేసిన ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భిన్న సంస్కృతి సంప్రదాయాలు కలిగిన భారతదేశంలో కుల వివక్షకు, సామాజిక అసమానతలకు మనుధర్మ శాస్త్రమే మూల కారణమని దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతిని దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ భారతదేశ వెనుకబాటుతనానికి మనుస్మృతియే ప్రధాన కారణమన్నారు. మనువు చెప్పిన సూత్రాలన్నీ పేదలను, మహిళలను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయన్నారు. అందుకే ప్రజలందరూ మనుధర్మాన్ని వీడి, ప్రజాస్వామిక ఆలోచన విధానంతో ముందుకు సాగాలన్నారు. సర్వ సమానత్వం సాధించాలంటే భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కావాలన్నారు. కార్యక్రమంలో ముక్కెర సంపత్ కుమార్, బంక చందు, వెన్న రాజు, ఎనగందుల శంకర్, గొర్ల ఐలేష్ యాదవ్, భూక్య సరోజన, పోతుగంటి బాలయ్య, గుగులోతు రాజు నాయక్, పొన్నాల వినోద్ కుమార్, గాలి పెల్లి శ్రీనివాస్, భువనగిరి రజిత, కొండ్ర రమాదేవి, బోయిని కమల, జేరుపోతుల సంజీవ్, బోయిని రాజ మల్లయ్య, లావుద్యా బిక్య నాయక్, బెజ్జంకి బాబు, తుమ్మ రాజారాం, రుద్రారపు శరత్ బాబు, బోయిని కొమురయ్య, బత్తుల రవి, రామగిరి కుమారస్వామి, బండారి అజిత్, సావుల మధు, బదనపురం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతుల అందజేత



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు సోమవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఓడినవారు మరింత ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి సహకారాన్ని అందించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఆర్గనైజర్లుగా వ్యవహరించిన డప్పు ప్రశాంత్, శనిగారి కరుణాకర్, పోతరాజు నరేష్, శనిగారి రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, పాల రమేష్ గౌడ్, ఆకుల ప్రభాకర్, మహ్మద్ అహ్మద్, నిజామోద్దీన్ విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

పెన్షన్ భిక్ష కాదు.. విశ్రాంత ఉద్యోగుల హక్కు

- జిల్లా ట్రెజరీ అధికారి బాలరాజు

నవతెలంగాణ-చేర్యాల

పెన్షన్ అనేది బిక్ష కాదని విశ్రాంత ఉద్యోగుల హక్కు అని సిద్ధిపేట జిల్లా ట్రెజరీ అధికారి బాలరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని వికాస్ గ్రామర్ పాఠశా లలో అఖిల భారత పెన్షనర్స్ డేను మండల అధ్యక్షుడు కొరెడ్ల రఘుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యల సాధనకు అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా నకారా జడ్జిమెంట్ పేరుతో పిలువబడే జడ్జిమెంట్ తెప్పిం చిన డిఎస్ నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన బాలరాజు మాట్లాడుతూ పెన్షనర్ల సంక్షేమానికి డిఎస్ నకారా చేసిన కృషిని కొనియాడారు. ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ పదవీ విరమణానంతరం



జీవితం సాఫీగా ఒడిదుడుగులు లేకుండా ఆత్మ నిర్భరంతో జీవించ డానికి తోడ్పడాలన్నారు. తాను చేర్యాల ప్రాంత వాసినని ఇక్కడే ఎక్కువ కాలం పని చేశానన్నారు. ఈ ప్రాంతం పై తనకు ఎంతో ప్రేమ ఉందని, తన సంతకం ద్వారా పెన్షనర్లకు పెన్షన్ అందజేసే అవకాశం ఉన్నందుకు అదృ ష్టంగా భావిస్తున్నానని తెలిపారు. పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకు ండా సేవలు అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని సీనియర్ పెన్షనర్లు కె. సి.ఎల్లయ్య, పి. రామచంద్రం, ఏ. పాపయ్య, ఎం. నాగభూషణం, వై.బాల పాపయ్య, ఏ. కృష్ణమూర్తి, బి. రాజ మల్లయ్య, కర్రె లక్ష్మి, కొమ్మూరి లక్ష్మిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు అమ్మన చంద్రారెడ్డి, రాజిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంద మల్లారెడ్డి, దూల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మారెడ్డి, చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి బి.రాజమల్లయ్య, గౌరవ అధ్యక్షుడు టీవీ.నారా యణ, ఉపాధ్యక్షుడు జి. గాలయ్య, కోశాధికారి పోలోజు వెంకటాద్రి, ప్రచార కార్యదర్శి బి.సాయిలు, ఆర్గనై జింగ్ కార్యదర్శులు ఏ. సుదర్శనం, కే.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హోటల్ ప్రారంభించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా సమీపంలో సోమవారం విహార విందు హెూటల్‌ను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, దుద్దెడ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్, నాయకులు దుర్గయ్య, నరేందర్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి దేవి అష్టమ వార్షికోత్సవం



నవతెలంగాణ-మిరు దొడ్డి

మహంకాళి దేవి అష్టమ వార్షికోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి దేవాలయంలో మహంకాళి దేవి అష్టమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పురోహితులు విట్టల రాజ పున్నయ్య శర్మ నేతృత్వంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఎలుమల స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ శర్మ రమేష్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, రెడ్డి సంఘం సభ్యులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద పద్మ కనకయ్య దంపతుల కూతురు మానస వివాహం సోమవారం మండల కేంద్రం రాయపోల్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. వివాహ వేడుకకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు షాదుల్లా,రామచంద్ర గౌడ్,గణేష్, బీఆర్ఎస్వి మండల సీనియర్ నాయకులు నందు,దయాకర్, కిష్టయ్య కరుణాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లయ్య, నాగయ్య, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

బీర్ల ఐలయ్యను కలిసిన నాయకులు

నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వ విప్‌గా నియామకమైన బీర్ల ఐలయ్యను చేర్యాలకు చెందిన కురుమ సంఘం నాయకులు ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గం కురుమ కులానికి చెందిన బీర్ల ఐలయ్య ఆలేరు ప్రభుత్వ విప్‌గా నియామకం కావడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం పాలకమండలికి పెద్దపీట వేసి న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తావని హామీ ఇచ్చారన్నారు. విప్‌ను కలిసిన వారిలో కురుమ సంఘం మండల నాయకులు శేవల్ల రాజయ్య, అందె అశోక్, అందె బీరయ్య, సూర్న శ్రీకాంత్, అందె నాని బాబు, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, చిగుళ్ల రాములు, మీస సత్యనారాయణ, బండారి కనకయ్య, బండారి సిద్ధులు, నంగి కనకయ్య, తిగుళ్ల శ్రీకాంత్, ఏగుర్ల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



రేపు అయ్యప్పస్వామి పడిపూజ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహిస్తున్నట్లు బెజ్జంకి అయ్యప్ప సేవ సమితి సభ్యులు సోమవారం తెలిపారు. పడిపూజ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో గజవాహనంపై అయ్యప్ప ప్రతిమతో శోభాయాత్ర ఉంటుందన్నారు. గణపతి పూజ, అభిషేకం, భజన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అయ్యప్పస్వామి దీక్షాపరులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై పడిపూజను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో సోమవారం నిర్వహించిన



క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, సాయిరాం, చర్చి ఫాదర్ పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నేతలు

నవతెలంగాణ-గజ్వేల్

సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు చర్చిలలో జరిగిన ప్రార్థన కార్యక్రమాల్లో మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎంపీపీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభా గ్యాలు చేకూరాలని కోరుతూ ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా ఆనంద కాంతులు వెల్లివిరియాలని, తెలంగాణ రాష్ట్రం పాడి పంటలతో సుభిక్ష ంగా ఉండాలన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో నాయ కులు ఏఎంసీ మాజీ డైరెక్టర్ రూబెన్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జకియొద్దిన్, కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ పాస్టర్లు తదితరులు ఉన్నారు.



భక్తిశ్రద్ధలతో చండీ, దత్త యజ్ఞాలు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ లో దత్త జయంతి సందర్భంగా సోమవారం లోక కళ్యాణార్థం 21 హెూమ గుండంలో దత్త యజ్ఞం, 5 హెూమ గుండాలల్లో త్రయాత్మిక చండి హెూమాన్ని వైదిక మంత్రాలతో రెండో రోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యావచనం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, యంత్రపూజ, చండీ పారాయణం, మహా మంగళహారతి యోగినీబలి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పూర్ణాహుతి అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర స్వామి మాట్లాడుతూ.. దేశంలో ఒక్కో ప్రాంతానికి ఒక్కో విశిష్టత ఉంటుం దని, భారతీయ సంస్కృతి అనేది అనేక సంస్కృతుల సమ్మేళనంగా పిలవబడుతుందన్నారు. యజ్ఞానికి సుమారుగా 216 మంది దంప తులు



హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు హాజరై శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతశ్రీ అనసూయ మాత, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ అల్లాడి వీరేశం,



కాంగ్రెస్ సీనియర్ నాయకులు సునీత-హన్మంతరావు పాటిల్, భాస్కర్ రెడ్డి, ఉదయ శంకర్ పాటిల్, అర్చకులు పరమేశ్వర శాస్త్రి, శివ శంకర్ స్వామి, శ్రీపాద స్వామి, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బుబిళ్ల మీద క్రిస్మస్, వాజపేయి చిత్రాలు

నవతెలంగాణ-గజ్వేల్

క్రిస్మాస్ పండుగ సందర్భంగా సబ్బుబిళ్ల మీద యేసుక్రీస్తు చిత్రాన్ని చిత్రించి రామకోటి రామరాజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రాన్ని కూడ సబ్బుబిళ్ల మీద చిత్రించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ చిత్రాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజపేయి దేశం, ధర్మం కోసం పని చేశారు తప్ప తన కోసం ఆయన ఒక్క రోజు కూడ జీవించాలనుకోలేదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో ఉన్నందుకు గర్వ పడుతున్నానన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా భారత దేశం ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో ఎప్పుడు ఉంటారన్నారు.



